# శ్రీకూర్మ జయంతి

సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్
Regd. 192/2019



మన పురాణాల లో శ్రీమహావిష్ణువు అవతరించిన దశావతారాల లో రెండవ అవతారం కూర్మావతారము. కూర్మము అనగా తాబేలు. రాక్షసులు దేవతలు అమృతము కోసము క్షరసాగరాన్ని (పాలసముద్రాన్ని ) చిలకడానికి మందర అనే పర్వతాన్ని కవ్వంగా తీసుకు వచ్చారు, పాల సముద్రంలో దించి నప్పుడు పర్వతం శక్తి ఎక్కువ ఉండడం వలన పాల సముద్రంలో మునిగిపోతుంటే, శ్రీమహావిష్ణువు కూర్మావతారం ధరించి మంధర పర్వతం ముంగిపోకుండా వీపు పైన మోస్తారు.ఇది కృత యుగంలో అవతరించిన అద్భుత అవతారం.


B.G.Sharma

ఒకసారి దేవేంద్రుని ప్రవర్తనకు కోపించిన దుర్వాస మహర్షి "దేవతలు శక్తి కోల్పోయి ముసలి తనం వస్తుంది " అని శపించారు. అందు వలన రాక్షసుల చేతిలో దేవతలు ఓడి పోతుండే వారు.వారు ఈ బాధను శ్రీవిష్ణువుతో మొర పెట్టుకోని "సకల ఔషధులకు,నిధులకు నిలయమై శ్రీ మహా విష్ణువు నివసించే పాల సముద్రాన్ని చిలికితే అమృతాన్ని పొందవచ్చు" అని శ్రీ విష్ణువు చెపుతారు.


गीताप्रेस गोरखपुर
GITA PRESS, GORAKHPUR [SINCE 1923]

దేవతలు ఆ బృహత్కార్యం చేయడానికి శక్తిని కోల్పోయి వున్నారు.అందుకు సహాయంగా శక్తివంతులుగా ఉన్న రాక్షసులతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. మందర పర్వతం పాలసముద్రాన్ని చిలికే కవ్వంగా, వాసుకి త్రాడుగా పాలసముద్రన్నీ చిలకడం ప్రారంభించారు. కాని మందర పర్వతం బరువుకి పాలసముద్రంలో మునిగిపోసాగింది. కార్యం జరదేమో అనే పరిస్థితి నెలకొన్నది.



అప్పుడు శ్రీ మహావిష్ణువు కూర్మావతారమును ధరించి ఆ పర్వతాన్ని మోస్తూ పాల సముద్రంలో మునగకుండా వీపు పైన పట్టుకున్నారు .

ఆ అవతారాన్ని పోతన తన భాగవతంలో ఇలా వర్ణించాడు.

*సవరనై లక్ష యోజనముల వెడల్పై కడు గఠోరంబైన కర్పరమున
నదనైన బ్రహ్మాండమైన నాహారించు ఘనతరంబగు ముఖ గహ్వరంబు
సకల చరాచర జంతురాసులనెల్ల మ్రింగి లోగొనునట్టి మేటి కడుపు
విశ్వంబుపై వేఱు విశ్వంబు పైబడ్డ నాగిన గదలనియట్టి కాళ్ళు
వెలిగి లోనికి జనుదెంచు విపుల తుండ
మంబుజంబుల బోలెడి యక్షియుగము
సుందరంబుగ విష్ణుండు సురలతోడి
కూర్మి చెలువొందనొక మహా కూర్మమయ్యె.*

అలా దేవదేవుని అవతార రక్షణతో పాలసముద్రన్ని చెలికె కార్యక్రమం కొనసాగింది. ముందుగా సమస్తన్ని నాశనము చేయగల హాలాహలము బయటకు వచ్చింది. దేవతల బాధ విని, కరుణించి

శ్రీ పరమేశ్వరుడు హాలాహలాన్ని త్రాగి తన కంఠంలోనే ఉంచుకున్నారు. అందుచేత ఆయనను గరళకంఠుడు అనీ, నీలకంఠుడు అనీ అంటారు. తరువాత సుర (మధువు,మత్తు పానీయం), ఆపై అప్సరసలు, కౌస్తుభము, ఉచ్చైశ్రవము, కల్పవృక్షము, కామధేనువు, ఐరావతం వచ్చాయి. ఆ తరువాత త్రిజన్మోహినియైన శ్రీలక్ష్మీదేవి ఉద్భవించింది. సకలదేవతలు ఆమెను అర్చించి, కీర్తించి, కానుకలు సమర్పించుకున్నారు. ఆమె శ్రీమహావిష్ణువును వివాహం ఆడింది. చివరకు ధన్వంతరి అమృత కలశాన్ని చేతబట్టుకొని బయటకు వచ్చారు. తరువాత విష్ణువే మోహినిగా ఆ అమృతం దేవతలకు మాత్రమే అందేలా చేసారు.


S.M.Pandit